# బయటికి నడుస్తున్నాం మాతో రండి

వి. మోహన్‌కుమార్

ప్రదీప చక్రవర్తి సభతీర్చాడు.

ప్రచండులు, ఉద్దండులు, మార్తాండులు ఎదురు బదురుగా సముచిత ఆసనాలను అధిష్టించారు. ఒక గుంపు పాలకపక్షం, మరోగుంపు ప్రతిపక్షం, ఎన్నికల తర్వాత జరుగుతున్న మొదటి సభ అది.

హర్షధ్వానాల మధ్య నిల్చున్నాడు చక్రవర్తి.

"గౌరవనీయులైన సభ్యులారా. ఈనాటినుండి ప్రజాపాలన నెలకొంటున్నది. కావున సమస్యలను మీరు నిర్భీతిగా మాట్లాడిన ఇంతకు ముందువలె తలతీయించి కోట గుమ్మమునకు కట్టించను కావున భయము అనవసరము ముఖ్య అమాత్యా చర్చ ప్రారంభించుము" చక్రవర్తి కూర్చున్నాడు

ప్రదీప చక్రవర్తికి 'జై' జయ జయధ్వానాలు మిన్నుముట్టాయి. ముఖ్య అమాత్యుడు లేచాడు "ఈనాటి కార్యక్రమంలో మొట్టమొదట క్షామ పరిస్థితిపై చర్చ ఆ తర్వాత నీటి ఎద్దడిపై చర్చ ఆ తర్వాత దేశంలో జరుగుతున్న దోపిడి, దొంగతనాలు " "అభ్యంతరము మహారాజా" ప్రతిపక్ష నాయకుడు లేచాడు అందరూ ఆయనవైపు చూసారు.

"మొట్టమొదట నీటి ఎద్దడిని గూర్చి చర్చించవలెను. ఆ తర్వాత క్షామ పరిస్థితి"

"వలదు వలదు." ఇంకో ప్రతిపక్ష నాయకుడు గట్టిగా అరిచాడు.

"మొట్టమొదట దోపిడి దొంగతనములపై చర్చ జరుగవలెను ఆ తర్వాతే క్షామం "

"ఇది అన్యాయం" ఓ స్వతంత్ర సభ్యుడు లేచాడు "ముందు క్షామం ఆ తర్వాతే ఏదేనా"

మహారాజుకు కోపం వచ్చింది. అలవాటు ప్రకారం రివ్వున లేచి కత్తి దూసాడు. కాని వ్యవస్థ మారిందని గుర్తు తెచ్చుకుని శాంతంగా "సభ్యులారా ఏదిముందు ఏదివెనుక అయిననేమి అన్నింటి గురించి చర్చించెదము ప్రశాంతముగా కూర్చొనుడు" అన్నాడు

"అంగీకరింపము మహారాజా, ముందుగా మేము కోరినదే చర్చించవలెను లేనిచో బయటకు వెళ్ళిపోయెదము" వాళ్ళు వెళ్ళిపోబోయారు "ఆగుడు అయిన ముందేమి చర్చించెదము"

"దోపిడీ దొంగతనములు" గట్టిగా అరుపు వినిపించింది పెద్ద గొంతున్న నలుగురే అలాగట్టిగా అరిచారో లేక ఎక్కువమంది అరిచారో తెలియదు "ముఖ్య అమాత్యా దొంగతనములను గురించి చర్చించుటకు అభ్యంతరమా?"

ముఖ్య అమాత్యుడు తలగోక్కున్నాడు

సర్వ సైన్యాధిపతి సభలో లేడు ప్రభూ చర్చకు అతను అవసరము"

"సర్వ సైన్యాధిపతి రాజీనామా అయ్యాలి" ఒక నాయకుడు గొంతెత్తి రారిచాడు. అంతే సర్వ సైన్యాధిపతి నిజీనామా గురించిన కేకలతో సభ చెండి పోయింది. కొంతమంది బయటికి నడివడానికి సిద్దపడ్డారు.

శాంతించుడు, శాంతించుడు" చక్రవర్తి ఖంగున అరిచాడు,

"ముందు అందరూ లోనికిరండు" ఆందరూ లోనికి వచ్చారు.

"ప్రభూ నిన్నరాత్రి నగరములో దొంగతనము జరిగినది, మన కార్యక్రమము ప్రకారము దీనిపయి చర్చ మధ్యాహ్నము జరుగవలెను. అందువల్ల సేనాని దొంగతనము జరిగిన ప్రాంతమును స్వయముగా చూచుటకు వెళ్ళినాడు ముఖ్య అమాత్యుడు వివరించాడు

"దీనిపయి చర్చను మధ్యాహంమునకు వాయిదా వేసెదము ఇంకొకదానిని చర్చించుడు" అన్నాడు చక్రవర్తి.

"చర్చించుము మహారాజా. సైన్యాధ్యక్షునికి సభపయి ఎంత గౌరవము ఉన్నదో దీని మూలముగా తెలియుచున్నది. ఇది సభకు అవమానము. మీకు అవమానము. ప్రజలకే అవమానము ఆయన రాజీనామా చేయవలెను దీనిపయిననే చర్చ జరగవలెను "

చక్రవర్తికి కోపం వచ్చింది "జరిగదు" అన్నాడు

"మేము సభనుండి వెళ్ళిపోయెదము" అందరూ బిల బిల బయిటికి వెళ్ళిపోతున్నారు

సభ ప్రారంభమయి కొన్ని క్షణాలు అవ్వలేదు అప్పుడే మూడుసార్లు బయటికి పోయోయారు చక్రవర్తి కుపితుడై "లోనికిరండు మిమ్ములను ప్రజలు ఎన్నుకొన్నది సభలో కూర్చుని చర్చించుటకు కాని చీటికి మాటికి అలిగి బయటకి పోవుటకు కాదు." అని గట్టిగా అరిచాడు అయినా సభలో కలకలం తగ్గలేదు,

"ముఖ్య అమాత్యుడు . "

"కిందకి కిందకి"

"సైన్యాధికారి "

"మరీ కిందికి"

"అధికార పక్షం "

"పాతాళానికి "

అందరూ అరుస్తూ బయటికి పోతున్నారు

"ఇలాంటి సభ్యులున్న సభ మూలంగా ఏం ప్రయోజనం

ప్రభుత్వానికి డబ్బులు దండుగ. అందువల్ల సభను రద్దుచేస్తున్నాను" అని ప్రకటించాడు చక్రవర్తి

అంతే సభ్యులు బిల బిల మంటూ లోపలికి వచ్చారు

"రద్దు వద్దు"

నినాదాలు మోగుతున్నాయి.